# పాపాయి నవ్వింది

గాడ్ల సత్యనారాయణ

**పాపాయి అందంగా లేదని పార్వతికి బాధగా వుంది. ముందు పుట్టిన అబ్బాయిలు యెంతో అందంగా వుంటారు. భర్త అందగాడు; తాను సరేసరి చదువుకొనే రోజుల్లో కాలేజీ బ్యూటీ...యిద్దరు అబ్బాయిల తర్వాత అమ్మాయి పుట్టాలని, ఆ అమ్మాయి అందరి అందం పుణికి పుచ్చుకోవాలని కలలు కనింది.**

అమ్మాయి పుట్టింది గాని అందంగా లేదు ... చప్పిడిముక్కు — చామన ఛాయ — పొట్టిగా బొద్దుగా వుంది. అదే పార్వతికి వ్యధగా వుంది.

పాపాయి పార్వతి వొడిలో తనకివేమి పట్టనట్టుగా నిశ్చింతగా నిద్రపోతుంది. ఆ నిద్ర చూడగానే పార్వతికి చిరుకోపం వచ్చింది. 'యీ మొద్దుకెలా పెళ్లిచేయాలో! ... దానికేమి కన్నవారిదే కదా కష్టం భర్తను వెదికి తీసుకరావటం! ... '' పార్వతి చికాకుతో తలయెత్తి చూచింది. యెదురింటి తోటలో వాళ్ల ఛీఫ్ భార్య శ్యామసుందరి తోటమాలికి యేమో చెప్పుతుంది. వాడు వినయంగా తోటలోని పూలు దోసిలితో తెచ్చి ఆమెకు యిస్తున్నాడు. మబ్బు చాటున వున్న సూర్యుని వెల్తురు ఆమె ముఖం మీద ప్రకాశ వంతంగా పడింది. నల్లగా, లావుగా, చప్పిడి ముక్కుతో పొట్టిగావున్న శ్యామ సుందరి దేనికో నవ్వుతూంది... ఆమెను చూడగానే పార్వతికి యేదో విడివడని సమస్య తీరి పోయినట్లని పించింది. వాళ్ల పాపాయిలో ఆమె పోలికలు కొట్టవచ్చినట్లుగా వున్నాయి. పార్వతికి చిన్న నవ్వు వచ్చింది ... ఆమె తమ కెక్కడా సంబంధం లేదు ... కాని ఆమె పోలికలు పాపాయికి వచ్చాయి. పెద్దయితే అచ్చం ఆమెలానే వుంటుంది కాబోలు ... పాపాయి



కడుపులో పడినప్పటి నుండి రోజూ ఆమెనే చూస్తూ, ఆమె రూపాన్ని యేవగించుకుంటూ వుంది. కడుపుతున్నప్పుడు దేన్ని యెక్కువ తలచుకుంటే అలాంటి పిల్లలే పుట్టుతారని యెక్కడో చదివినట్లు జ్ఞాపకం వచ్చింది. యిదియేమి కర్మరాబాబు అని నిట్టూర్చి మెల్లిగా పాపాయిని మంచం మీద పడుకోబెట్టి లేవబోయింది ...

"పార్వతీ..." అన్న పిలుపు విని ఆగి పోయింది. యే రూపాన్ని చూడగూడదను కుంటూంటో ఆ శ్యామసుందరి ఆమె యింటి గుమ్మంలో నిలబడి యుంది. పార్వతి హడావుడిగా లేచి తమ బాస్ భార్యను మర్యాద చేయబోయింది.

"ఫుష్ ... పాపలేస్తుంది ... '' అంటూ కుర్చీ మంచం దగ్గరికి లాక్కుంటూ కూర్చుంది శ్యామసుందరి. నిద్రపోతున్న పాపాయి ముఖంలోకి ఆనందంతో చూస్తుండి పోయింది.

పార్వతి శ్యామసుందరిని తేరిపార చూచింది. యేనాడూ లేని విమర్శనా దృష్టి వచ్చింది ఆ రోజు. నలుపువైపు మొగ్గుతూ వున్న ఛామన ఛాయ — మోతాదును మించిన లావు—పొట్టి తనం. కొట్టవచ్చినట్లున్న చప్పిడి ముక్కు— కాని ఆమె ముఖం ఆనందంతో విప్పారియుంది. తలకు పోసుకున్న తలలో పాపిడి మధ్యలో తెల్లటి వెంట్రుకలు— పట్టుచీర— మెడలో ముత్యాల హారం...అలా చూస్తూ వుండి పోయింది. శ్యామసుందరిలో యేదో తృప్తి, నిండుతనం ప్రస్ఫుటంగా కానవస్తున్నాయి.

తన మీద నిలచిన చూపులనప్పుడే గమనించినట్లు శ్యామసుందరి "ఏమిటోయి అలా చూస్తున్నావు? ముసలితనంలో యీమెకీ అలంకారాలు యెందుకని కదూ? యీరోజు మా మేరేజిడే..." అంటూ యెంతో సిగ్గుపడి పోయింది. చిన్న చిరునవ్వు నవ్వింది. "అంతే కాదు. యీ రోజు నా లక్కీ డే... యీ రోజే మా శ్రీవారు నన్ను కాలేజీలో చూచారు. వారు నాకంటే మూడేళ్ళ సీనియరు. ప్రిన్సిపాల్ రూములో నుండి వస్తున్న నన్ను చూచారట. అమాంతం నన్ను ప్రేమించారట..."

పార్వతి నవ్వింది. శ్యామసుందరి గలగలా నవ్వేసింది. "అంత అందంగా వుండే చిట్టిబాబుగారు యీ అనాకారిని ఎలా ప్రేమించారని ఆశ్చర్య పోతున్నావు కదూ!... మా పెళ్ళి అయిన యీ ముప్పయి సంవత్సరాలలో నా విశాల నేత్రాలు, వంకీలు తిరిగిన జుట్టు— మధురమైన భావాలు మా శ్రీవారు పొగడని రోజు లేదు...చాలామంది డబ్బుచూచి నన్ను చేసుకున్నారనుకుంటారు. కాని మా పెళ్ళి నాటికి మా నాన్న గారు పేద బడిపంతులు. అప్పుడే వుద్యోగంలో కాలుపెట్టిన శ్రీవారు... యింత త్వరలో పెద్ద ఆఫీసరవటానికి నేను, నేను వారింట్లో కాలు పెట్టినవేళ అంటారు. కాని వారి సామర్థ్యం అని యెప్పుడూ వొప్పుకోరు పార్వతీ!" ఆమె కన్నులు తృప్తి ఆనందంతో మెరిసి పోతున్నాయి.

పార్వతికి కనువిప్పు కలిగినట్లయింది. ఆమె చెప్పినవన్నీ నగ్న సత్యాలు... యీ రోజు ఆమె కుమారులు, అల్లుళ్లు ఆఫీసర్లు. ఎంతో ఆనందంగా వున్నారు. చిట్టిబాబుగారికి శ్యామసుందరి అంటే ప్రాణం. వారిది ఆదర్శ దాంపత్యం... అందానికీ సుఖ జీవనానికి సంబంధం లేదు...

పాపాయి కదలినట్లయి పార్వతి పాపను చూచింది. రెండు కన్నులూ తెరచి తన వైపు చూచి కేరింతాలు కొట్టింది. తన్నుగురించి గాని తల్లిమనసులోని బెంగ గాని పాపకు పట్టినట్లు లేదు. పాపవి విశాల నేత్రాలు— వంకీలు తిరిగిన జుట్టు. నవ్వితే యెంత అందంగా బుగ్గలు సొట్టలు పడుతున్నాయి. తొడలు పనసతొనలు ... అంతవరకు తాను గుడ్డిదయింది. పాప యెంత అందంగా వుంది!

శ్యామసుందరి లేచి నిల్చుంది. పాప రెండు బుగ్గలు చిదిమి ముద్దుపెట్టుకుంది. "వని వుంది వస్తానోయి! మీ పాప నవ్వులు తీయని వెన్నెలలోయి...లక్కీ బేబి ... ఎవరి గృహం పావనం చేస్తుందో!" మరల ముద్దాడి వెళ్లిపోయింది.

పార్వతి హృదయంలో మబ్బులు వీడిపోయాయి. పాపాయి పార్వతిని చూచి ముసిముసిగా... పెంగా నవ్వింది.


## ఆంధ్ర సచిత్ర వార పత్రిక

తేదీ 24–1–1975 నుంచి ఆంధ్ర సచిత్ర వార పత్రిక విక్రయింపబడే ధర ఈ క్రింది విధంగా వుంటుందని పాఠకులకు మనవి చేస్తున్నాము.

**విడిప్రతి వెల ... 0-60 పైసలు.**

*క్రొత్త చందా వివరాలు*

| | న్యూస్ ఏజంటుద్వారా రు. పై. | పోస్టుద్వారా రు. పై. |
|---|---|---|
| సంవత్సరం చందా | 31 – 20 | 33 – 80 |
| అర్ధ సంవత్సరం | 15 – 60 | 16 - 90 |
| మూడు మాసములకు | 7 – 80 | 8 – 45 |


గమనిక :— పై తేదీనుండి ప్రస్తుత చందాదార్ల పైకము క్రొత్త చందారేట్ల ననుగుణంగా చందా గడువును సవరించగలము.

మేనేజరు
ఆంధ్రపత్రిక

పరిచయం చేస్తున్నారు

నేషనల్స్
కాశ్మీర్
పెయిన్ బామ్

త్వరిత నివారణ కొరకు తల నొప్పి.
జలుబులు నడుము నొప్పి.
కండరముల నొప్పి.
మరియు బెణుకు.
తయారు చేయువారు:
ది నేషనల్ ట్రేడింగ్ కంపెనీ (మద్రాసు)
మద్రాసు-600032.




Kiron